నారే నన్నేరో నారే నన్నార చిన్నా మట్టి మిద్దెల గట్టి పందిళ్ళేసిండ్రో
పందిరి గుంజేల ఎర్రా మట్టి తో రంగులు దిద్దిండ్రో// కోరస్//

రేగడి మన్ను ముద్దల తోని ... .. రేగడి మన్ను ముద్దల మలిసి ఎడ్లను చెసిండ్రో
సొప్పా బెండ్లా ఈనెలు దీసి బండిని జేసిండ్రో// కోరస్ //
చెక్క బొమ్మల బట్టల గట్టి . .. . బండిల నిలిపిండ్రో
పిల్లలు రేలా పాటలతోని ..పిల్లలు బొమ్మల పెండ్లిలు చేసి
పెద్దలవుతుర్రో// పాటా పాడేటి //

పాటా పాడేటి పిల్లలు ఉటా సెలెమాల్లో ఆట లాడేటి పిల్లలు మోట గిరకల్లో
వాగు లోని సేపాలోలె ఈదుతున్నారో// 2//
ఒడ్డున రెళ్ళు గడ్డిలాగా ఉగుతున్నారో// .2// //పాటా //
ఎత్తు వంకర గట్టు నుంచి . . ..వంపుల దునికిన్డ్రో మెత్తని ఇసుక కుప్పల మీదా గంతులేస్తుర్రో ..
చిట్టి సేతుల తో నీ పిట్టా గూల్లను కడుతుర్రో ఆ పికిలి పిట్టల సుశీ గూటికి రమ్మని పిలిసిర్రో

ఎట్టి కెరటాల తోటి . .. ... సెలయేటి కెరటాల తోటి ఎట్టి కెరటాల తోటి పోటీ పడుతుర్రో
ఎగిరే కొంగల బారు చూసి పరుగు పెడుతుర్రో .ఎల్లో ఎన్నెల్లో .. .. ఎల్లో ఎన్నెల్లో/
ఆటలాడేటి పిల్లలు మోట గిరకల్లో లేత సేతూల పిల్లలు మోటుగాకులా
అరె గుణగుణ నడకాల గునుగు పూతంట్ల కనుగు పుతాలా పిల్లలు
కదిలే నీడల్లా సాగనా గా ర రేలా రేలా రేలా రేలా రేలారే ' " " " "' " "

Contributed By: sampathg